10 YEAR ANNIVERSARY 2014 - 2024

# పెన్ పవర్

తెలంగాణ రౌండప్

గురువారం 17 అక్టోబర్ 2024 పేజీలు 8


## సీఎం రేవంత్ రెడ్డితో రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ భేటీ

- జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసిన డీఎస్‌పీ
- ఈ నెల 19న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్న మ్యూజిక్ ఈవెంట్‌కు ఆహ్వానం
- సీఎం వద్దకు రాక్‌స్టార్ వెంట బండ్ల గణేశ్

-మిగతా 2లో





మృతుడు రామ్ ఫైల్ ఫోటో..







మృతుడు లక్ష్మణ్ ఫైల్ ఫోటో..

# కెమికల్ సంపులోపడి... అన్నదమ్ములు మృతి

### మూతపడిన పరిశ్రమలో పనులు చేసేందుకు వచ్చిన రామ్,లక్ష్మణ్ (కవలలు) దుర్మరణం..

- జీడిమెట్ల పారిశ్రామిక వాడలోని "సాబూరి కెమికల్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీలో ప్రమాద ఘటన..
- మూడు సంవత్సరాలుగా మూలన పడ్డ కంపెనీలో ఫ్యాబ్రికేషన్ పనులకు వచ్చిన రామ్, లక్ష్మణ్..
- జీడిమెట్ల పారిశ్రామిక వాడను ఔటర్ రింగ్‌రోడ్డు అవతలికి తరలించాలని ఆదేశాలు బుట్ట దాఖలు..
- మరోవైపు జీడిమెట్ల పరిసర కాలనీల ప్రజలకు కాలకూట విషాన్ని చిమ్ముతున్న కెమికల్ ఫ్యాక్టరీలు..
- కాసుల వేటలో కాలుష్య నియంత్రణ మండలి అధికారులు..?
- ఎస్వీ కోపరేటివ్ సొసైటీలో కుప్పలు తెప్పలుగా వ్యర్థ రసాయన గోడౌన్స్..
- కెమికల్ ట్రేడింగ్‌ల మాటున వ్యర్థ రసాయనాల వ్యాపారం..
- ఇండస్ట్రియల్ మున్సిపాలిటీ ఉన్నప్పటికీ అక్రమ గోదాముల నియంత్రణ శూన్యం..

జీడిమెట్ల పారిశ్రామిక వాడ ఒకప్పుడు ఆసియాలోనే అతిపెద్ద పారిశ్రామిక రంగంగా పేరొందినది.. పెరుగుతున్న జనాభా.. విస్తరిస్తున్న పరిసర కాలనీలకు అనుగుణంగా.. కాలుష్యాన్ని నివారించేందుకు, గత పదేళ్ల క్రితమే ఔటర్ రింగ్‌రోడ్డు అవతలికి ఫ్యాక్టరీలను తరలించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు నిబంధనలు ఉన్నప్పటికీ..! పారిశ్రామిక వేత్తలు పలుకుబడితో జీడిమెట్లలోనే పలు ఫార్మా కంపెనీలు కొనసాగటం విశేషం.. ప్రమాదకర విషవాయువులను వదులుతున్న కెమికల్ ఫ్యాక్టరీలను అప్పుడు బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ ప్రోత్సహిస్తోందని ప్రజల నుండి వ్యతిరేకత వస్తుంది.. దీనికితోడు సుభాష్ నగర్ "ఎస్వీ కోపరేటివ్ సొసైటీ"లో అక్రమ గోదాములు రోజు రోజుకు విచ్చలవిడిగా నిర్మించి ట్రేడింగ్‌ల పేరిట వ్యర్థ రసాయనాలు నిలువ వుంచి అక్రమంగా కెమికల్ దందా చేస్తున్నట్లు స్థానికులు (పరిసర కాలనీల) ఆరోపిస్తున్నారు.. జేఈటిఎల్, రాంకీ వేస్ట్ మేనేజ్మెంట్‌కి తరలించాల్సిన వ్యర్థ రసాయనాలను కూడా భారీ ట్యాంకర్‌ల ద్వారా ఎస్వీ కోపరేటివ్ సొసైటీలోని కొందరు కెమికల్ మాఫియా గోదాములకు తరలిస్తున్నట్లు సమాచారం.. ఒక్కోసారి కెమికల్ కలయికలు వికటించి అగ్నిప్రమాదాలు సంభవిస్తుండగా, ప్రమాదంలో కార్మికులు మృతిచెందిన సంఘటనలు కోకొల్లలు.. మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 16:

-2లో



# జూలైలో కూల్చివేత.. అక్టోబర్‌లో మళ్ళీ పనులు..

- ప్రమాదకర ఐదంస్తుల అక్రమ నిర్మాణం కూల్చివేయాలి..! క్రిమినల్ కేసులు పెట్టాలి..!
- దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కి బీజేపీ నేత ఆకుల సతీష్ ఫిర్యాదు..

- మల్లంపేట్ మాదాసు కాలనీలో కూల్చివేసిన ఐదంస్తుల అక్రమ కట్టడాన్ని దర్జాగా నిర్మాణం..
- గత జూలై 2, 3 తేదీలలో స్లాబ్‌లు గ్యాస్ కట్టర్‌లతో కట్‌చేసి కూల్చివేసిన దుండిగల్ మున్సిపల్..
- ప్రణీత్ బిల్డర్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అనుమతులు లేని ఐదంస్తుల అక్రమ కట్టడం..
- అప్పుడు బీఆర్ఎస్ నేతల అండతో ఐదంస్తులు స్లాబ్‌ల నిర్మాణం..! అంటూ ఆరోపణలు..
- ఇప్పుడు కాంగ్రెస్ నేతల సహకారంతో కూల్చివేసిన నిర్మాణాన్ని మళ్ళీ నిర్మిస్తున్న వైనం..
- జూలై నెలలో కూల్చివేతలతో దృఢత్వం కోల్పోయిన ప్రణీత్ ప్రమాదకర కన్‌స్ట్రక్షన్‌కి పైపై మెరుగులు..

-3 లో

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మార్పు ఇదే

- ఉన్న పథకాలను బంద్ పెట్టడమే కాంగ్రెస్ తెచ్చిన మార్పు అని విమర్శ
- అభివృద్ధి నిధులు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని మండిపాటు
- ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్న హరీశ్ రావు



-2 లో

# కెమికల్ సంపులోపడి.. అన్నదమ్ములు మృతి..








- మొదటి పేజ తరువాయి

కెమికల్ కంపెనీలు భద్రతా చర్యలను విస్మరించడం.. సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఇద్దరు అన్నదమ్ములు (కవలలు) అన్యాయంగా మృత్యువాత పడ్డారు.. మూలన పడిన కెమికల్ ఫ్యాక్టరీ పునర్నిర్మాణంలో భాగంగా పనులు చేసేందుకు వచ్చిన ఆ ఇద్దరు అన్నదమ్ములు కెమికల్ సంపును శుభ్ర పరిచేందుకు పనులు చేస్తుండగా ఈ ప్రమాద ఘటన చోటుచేసుకున్నట్లు పోలీసులు ప్రాథమిక విచారణలో తేల్చారు.. వివరాల్లోకి వెళ్తితే..! జీడిమెట్ల పారిశ్రామిక వాడలో మూతపడిన "సాబూరి కెమికల్స్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీలో "రెనోవేషన్‌లో" భాగంగా.. ఫ్యాబ్రికేషన్ పనులు చేసేందుకు వచ్చిన ఇద్దరు అన్నదమ్ములు (కవలలు) రామ్, లక్ష్మణ్ మృతిచెందారు.. ప్రమాదవశత్తు ఒకరు కెమికల్ సంపులో పడిపోగా, కాపాడే ప్రయత్నంలో అన్న కూడా సంపులో పడి మృతి చెందిన ఘటన పలువురిని కలిచివేసింది.. జీడిమెట్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.. ఇద్దరూ కార్మికుల మృతికి కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంగానే ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది.. సరైన భద్రతా చర్యలు చేపట్టక పోవడం వల్లనే ఈ ప్రమాదం అంటూ బాధితులు ఆరోపిస్తున్నారు.. గత మూడు సంవత్సరాల నుండి మూతపడిన కంపెనీ రెనోవేట్ చేసే ముందు కనీస జాగ్రత్తలు విస్మరించినట్లు స్పష్టమవుతుంది.. కెమికల్ ట్యాంకులను శుభ్రం చేసేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోకుండానే కార్మికులతో పనులు చేయించినట్లు తెలుస్తోంది.. అందులోనూ మూడేళ్ళుగా మూతపడిన కెమికల్ ఫ్యాక్టరీలోని కెమికల్ ట్యాంక్‌ల పట్ల అవగాహన లేమితో క్లీనింగ్ ప్రక్రియ చేపట్టినట్టు విమర్శలు లేకపోలేదు.. ట్యాంక్‌లో పడి మృతి చెందిన కార్మికులు రామ్ కుమార్, లక్ష్మణ్ కుమార్ అపస్మారక స్థితిలోకి వెళ్ళి మృతి చెందగా..! మరొక కార్మికుడు సురేందర్ రెడ్డికి చికిత్స అందిస్తున్నారు.. అతని పరిస్థితి కూడా విషమంగా ఉన్నట్లు సమాచారం.. బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు తో మృత దేహాల్ని ఆసుపత్రి కి తరలించి కేసు నమోదు చేసుకొని జీడిమెట్ల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు..


జీడిమెట్ల పారిశ్రామిక వాడలో గాలిలోకి విష వాయువులు..

## తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మార్పు ఇదే

హైదరాబాద్ పెన్ పవర్:తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన మార్పు... ఉన్న పథకాలు నిలిపివేయడమేనని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభివృద్ధి నిధులు ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గానికి రూ.5 కోట్లు ఇస్తామని బడ్జెట్‌లో చెప్పిన ప్రభుత్వం... ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. వెంటనే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

మహిళలకు రెండు బతుకమ్మ చీరలు ఇస్తానన్న రేవంత్ రెడ్డి ఒక్కటి కూడా ఇవ్వకుండా మోసం చేశారని విమర్శించారు. రూ.15 వేలు రైతుబంధు ఇస్తానని చెప్పి గుండుసున్నా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కంటే మంచి కిట్ ఇస్తానని చెప్పి పేద గర్భిణీలను మోసం చేశాడని ధ్వజమెత్తారు. ఆగస్ట్‌లోనే వేయాల్సిన చేప పిల్లలను అక్టోబర్ వచ్చినా వేయలేదని మండిపడ్డారు. చేప పిల్లలకు బడ్జెట్ కూడా కేవలం రూ.16 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు.ముఖ్య నేతల కోసం ఓఆర్ఆర్ దక్షిణ భాగం అలైన్‌మెంట్ మార్చారని హరీశ్ రావు ఆరోపించారు. రీజినల్ రింగ్ రోడ్డు దక్షిణ భాగం కేంద్ర ప్రభుత్వమే నిర్మించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని కొంతమంది నేతలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నారన్నారు. దక్షిణ భాగాన్ని కేంద్రం నిర్మించాలని, కానీ కావాలనే రాష్ట్ర ప్రభుత్వం తాము నిర్మిస్తామని చెబుతోందన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ భేటి

హైదరాబాద్ పెన్ పవర్:సీఎం రేవంత్ రెడ్డిని ప్రముఖ సంగీత దర్శకుడు, రాక్‌స్టార్ దేవీశ్రీ ప్రసాద్ కలిశారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో సీఎంతో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను డీఎస్పీ నేడు మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ నెల 19న హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహిస్తున్న మ్యూజిక్ ఈవెంట్‌కు రావాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రులను దేవీశ్రీ ఆహ్వానించారు. ఈ సమావేశంలో రాక్‌స్టార్ వెంట ప్రముఖ సినీ నిర్మాత, కాంగ్రెస్ నేత బండ్ల గణేశ్ కూడా ఉన్నారు.

## కులగణనను స్వాగతిస్తున్నం : ఎమ్మెల్సీ కోదండరాం




హైదరాబాద్ పెన్ పవర్: బీసీ కులగణన పారదర్శకంగా జరిపి, దీని ఆధారంగానే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖరారు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, ఎమ్మెల్సీ ప్రొ. కోదండరాం కోరారు. ఇవాళ నాంపల్లి లో పార్టీ ఆఫీస్‌లో ప్రెస్‌మీట్ లో ఆయన మాట్లాడారు. కులగణనను తాము స్వాగతిస్తున్నామన్నారు. 'బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఎక్కడ పోయిందో . ప్రజల మధ్య సమగ్ర కుటుంబ సర్వే పెట్టలేదు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు స్టార్ట్‌చేసిన స్కీంలు, ప్రాజెక్టులను ఇప్పుడు విమర్శిస్తోంది.. గత ప్రభుత్వం చేసిన అప్పుల వల్ల హాస్టల్ ల అద్దెలు చెల్లించడంలో కాస్త జాప్యం అయింది. ఆరోగ్య శ్రీ, స్టూడెంట్స్‌ఫీజుల బకాయిలు , ఉద్యోగుల డీఏలు గత ప్రభుత్వం నుంచే పెండింగ్ లో ఉన్నాయి. మూసీ ప్రక్షాళన అద్భుతమైన కార్యక్రమం.ఆర్ఓఆర్ బిల్లుపైన అధ్యయనం చేస్తున్నం. నదులు, చెరువుల పునరుద్ధరణ వల్ల కలిగే ప్రయోజనాలు అందరికీ దక్కాలి. పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న కృషిని అభినందిస్తున్నం. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా ఉంటాం' అని కోదండరాం అన్నారు.

జూలై నెలలో కూల్చివేసిన అదే ఐదంస్తుల అక్రమ నిర్మాణంలో యధేచ్ఛగా పనులు..



దుండిగల్ మున్సిపల్ కమిషనర్ సత్యనారాయణకు బీజేపీ నేతలు ఫిర్యాదు..



# జూలైలో కూల్చివేత... అక్టోబర్‌లో మళ్ళీ పనులు

## ప్రమాదకర ఐదంస్తుల అక్రమ నిర్మాణం కూల్చివేయాలి..! క్రిమినల్ కేసులు పెట్టాలి..!


## దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కి బీజేపీ నేత ఆకుల సతీష్ ఫిర్యాదు..

- మల్లంపేట్ మాదాసు కాలనీలో కూల్చివేసిన ఐదంస్తుల అక్రమ కట్టడాన్ని దర్జాగా నిర్మాణం..
- గత జూలై 2, 3 తేదీలలో స్లాబ్‌లు గ్యాస్ కట్టర్‌లతో కట్‌చేసి కూల్చివేసిన దుండిగల్ మున్సిపల్..
- ప్రణీత్ బిల్డర్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న అనుమతులు లేని ఐదంస్తుల అక్రమ కట్టడం..
- అప్పుడు బీఆర్ఎస్ నేతల అండతో ఐదంస్తులు స్లాబ్‌ల నిర్మాణం..! అంటూ ఆరోపణలు..
- ఇప్పుడు కాంగ్రెస్ నేతల సహకారంతో కూల్చివేసిన నిర్మాణాన్ని మళ్ళీ నిర్మిస్తున్న వైనం..
- జూలై నెలలో కూల్చివేతలతో దృఢత్వం కోల్పోయిన ప్రణీత్ ప్రమాదకర కన్‌స్ట్రక్షన్‌కి పైపై మెరుగులు..



గత జూలై నెలలో ప్రణీత్ కన్‌స్ట్రక్షన్ ఐదంస్తుల అక్రమ కట్టడం.. పాత చిత్రం..

**మేడ్చల్ జిల్లా బ్యూరో, పెన్ పవర్, అక్టోబర్ 16:** దుండిగల్ మున్సిపాలిటీలో టౌన్‌ప్లానింగ్ వ్యవస్థ అత్యంత దుర్భర స్థితిలో ఉంది.. సంబంధిత టౌన్‌ప్లానింగ్ అధికారులే అక్రమ కట్టడాలను దగ్గరుండి ప్రోత్సహిస్తున్నారని స్పష్టమవుతుంది.. ధనార్జనే ధ్యేయంగా విధులు నిర్వర్తిస్తూ..! ప్రమాదకర అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారు..మరోవైపు అక్రమ నిర్మాణాలపై కఠినమైన చర్యలు చేపట్టడానికి, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన టిజి-బిపాస్ చట్టం, అధికారుల చేతిలోనే అబాసుపాలు అవుతుంది.. ఈ ఏడాది జూలై 2, 3, తేదీల్లో మల్లంపేట్ మాదాసు కాలనీలో కూల్చివేసిన ఐదంస్తుల అక్రమ కట్టడంలో గత 20 రోజులుగా యధేచ్ఛగా పనులు కొనసాగటం విశేషం.. ఐదంస్తుల అక్రమ నిర్మాణానికి ఎలాంటి నిర్మాణ అనుమతులు లేకుండా నిర్మిస్తున్నారని గత జూలైలో (2024) మున్సిపల్ అధికారులు గ్యాస్ కట్టర్‌లతో స్లాబ్‌లు కట్‌చేసి కూల్చివేతలు చేపట్టిన అధికారులు, మళ్ళీ నిర్మిస్తున్నప్పటికీ..ఎలాంటి చర్యలు లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.. దృఢత్వం కోల్పోయిన స్లాబ్‌లను పైపై మెరుగులతో పునర్నిర్మాణం చేపడుతూ..! ప్రమాదకర అక్రమ కట్టడాన్ని మున్సిపల్ అధికారులు ప్రోత్సాహించడంపై పలువురు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు..మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణ, టౌన్‌ప్లానింగ్ అధికారిని సంజునా దృష్టికి తీసుకెళ్ళినా చర్యలు శూన్యం..! మల్లంపేట్‌లో ఐదంస్తుల అక్రమ కట్టడంపై ఓ కాంగ్రెస్ నేత సిఫార్సులు ఉన్నట్లు బీజేపీ నేతలు ఆరోపిస్తున్నారు..



Akula Satish,
Ex president,BJP, Nizampet Corporation
#9912345194

16-10-2024

To,
The Commissioner,
Dundigal Municipality,Medchel Dist.

Subject: సర్వే నెంబర్ 272/AA, ప్లాట్ నెంబర్ 88,89 మల్లంపేట నందు అనుమతులు లేకుండా 5 అంతస్తుల కమర్షియల్ నిర్మాణం జులై3-2024 కూల్చివేసిన మళ్లీ నిర్మాణంపై చర్యలు తీసుకొని, నిర్మాణదారుడుపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని.

Respected sir

మేము మీ దృష్టికి తీసుకువచ్చే విషయం ఏమనగా సర్వే నెంబర్ 272/AA, ప్లాట్ నెంబర్ 88 89 మల్లంపేట దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ /హెచ్ఎండిఏ అనుమతులు లేకుండా గతంలో ఐదంతస్తుల కమర్షియల్ నిర్మాణం చేయగా, మా ఫిర్యాదు మేరకు 2-07-2024 మున్సిపల్ అధికారులు అన్నిస్లాబులను కూల్చివేయడం జరిగింది. కానీ గత పది రోజులుగా ఎలాంటి అనుమతులు లేకుండానే గతంలో కూల్చివేసిన బిల్డింగ్ మళ్లీ నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 under section 178(2) ప్రకారం అనుమతులు లేకుండా నిర్మాణాన్ని కూల్చివేయడం కాకుండా, సీజ్ చేసే అధికారం మున్సిపల్ అధికారులకి ఉన్నది. ఈ మల్లంపేట నిర్మాణం నందు ఒకసారి అనుమతులు లేదని కూల్చివేసిన మరొకసారి ఎలాంటి అనుమతులు పొందకుండానే నిర్మాణం చేయడం కారణం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల ఒత్తిడిలే కాకుండా, మున్సిపల్ అధికారులు కూడా లోపాయికారిగా సహకరిస్తున్నట్టుగానే కనిపిస్తుంది. కావున తెలంగాణ మున్సిపల్ చట్టం 2019 ప్రకారం అనుమతులు లేకుండా గతంలో ఒకసారి కూల్చివేసిన భవనాన్ని మళ్లీ అనుమతులు పొందకుండా నిర్మిస్తున్నారు కావున, బిల్డింగ్ మొత్తాన్ని కూల్చివేయాలని అదేవిధంగా నిర్మాణదారుడుపై పోలీస్ కేసు నమోదు చేయాలని మరియు నిర్మాణాన్ని కూల్చివేయడానికి అయిన ఖర్చుని నిర్మాణ దారుణం నుండే వసూలు చేయాలని మా యొక్క డిమాండ్.

*సర్వే నెంబర్ 272 ప్లాట్ నెంబర్ 88,89 మల్లంపేట నందు అనుమతులు లేకుండా గతంలో ఒకసారి కూల్చివేసిన మళ్లీ నిర్మాణం, తక్షణమే నిర్మాణాన్ని కూల్చివేయాలి.

*అనుమతులు లేకుండా పదేపదే నిర్మాణం చేస్తున్నారు కావున భవన నిర్మాణదారుడుపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి.

*భవన నిర్మాణదారుడు నుండి నిర్మాణం కూల్చివేయడానికి అయ్యే ఖర్చును కూడా వసూలు చేయాలి.

*అనుమతులు లేకుండా నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అధినాయకుడి సోదరులు రాజకీయ ఒత్తిడిలు మానుకోవాలి.

DUNDIGAL MUNICIPALITY INWARD DT. 16/10/2024 MEDCHAL MALKAJGIRI DIST. T.S.

(M. Arun Rao) E-AS

(A. Sathish)

కమిషనర్‌కి ఇచ్చిన ఫిర్యాదు..

## దుండిగల్ మున్సిపల్ కమిషనర్‌కి బీజేపీ ఫిర్యాదు..

దుండిగల్ మున్సిపల్ మల్లంపేట్‌లో అనుమతులు లేని ఐదంతస్తుల కమర్షియల్ బిల్డింగ్‌పై బీజేపీ నేతల ఆధ్వర్యంలో బుధవారం మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణకు ఫిర్యాదు చేశారు.. బీజేపీ నాయకులు ఆకుల సతీష్ మాట్లాడుతూ.. మల్లంపేట్ మాదాసు కాలనీలో ప్రణీత్ బిల్డర్స్ సుమారు 500 గజాల్లో నిర్మించిన అనుమతుల్లేని ఐదంస్తుల అక్రమ నిర్మాణాన్ని..! 2024 జూలై 2, 3, తేదీలలో మున్సిపల్ అధికారులు టిజి-బిపాస్ చట్ట ప్రకారం కూల్చివేసిన అధికారులు, మళ్ళీ నిర్మించుకోవడానికి అనుమతి ఎలా ఇస్తారని బీజేపీ నాయకుడు ఆకుల సతీష్ ప్రశ్నించారు.. గ్యాస్ కట్టర్‌లతో స్లాబ్‌లు కూల్చివేసి దృఢత్వం కోల్పోయిన నిర్మాణాన్ని పైపై పూతలతో ప్రమాదకరంగా నిర్మిస్తుంటే..! టౌన్‌ప్లానింగ్ అధికారులు చోద్యం చూస్తున్నారని అన్నారు.. అధికారుల మౌనం ప్రజలను ప్రమాదంలో పెట్టే విధంగా ఉన్నాయని సతీష్ ఆరోపించారు.. అనుమతుల్లేని ఐదంస్తుల ప్రణీత్ అక్రమ కన్‌స్ట్రక్షన్‌ని తక్షణమే కూల్చివేతలు చేపట్టి..! సదరు బిల్డర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు.. అనంతరం దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కె.సత్యనారాయణకి ఫిర్యాదును అందజేశారు.. ఈ కార్యక్రమంలో ఏంబరి ఆంజనేయులు, అరుణ్ రావు, గోపి, రాజు, గణేష్, మహేష్, ముఖేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు



2024 జూలై 2, 3న మల్లంపేట్‌లో మున్సిపల్ కూల్చివేతలు..ఫైల్ ఫోటో..



గత జూలై నెలలో కూల్చివేతకు గురైన ప్రణీత్ బిల్డర్ నిర్మాణం..

# రేవంత్ రెడ్డి పిచ్చోడిలా మాట్లాడుతున్నాడు: రాజయ్య తీవ్ర వ్యాఖ్యలు

- రేవంత్ రెడ్డి ఏం మాట్లాడుతున్నారో ఎవరికీ అర్థం కావడం లేదని ఎద్దేవా
- హైదరాబాద్‌కు మూడు వైపులా సముద్రం ఉందనడం విడ్డూరమని వ్యాఖ్య
- తెలంగాణలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందని విమర్శ



**హైదరాబాద్ పెన్ పవర్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి పిచ్చిపట్టిన వ్యక్తిలా మాట్లాడుతున్నారని, ఆయన మాట్లాడేది ఎవరికీ అర్థం కావడం లేదన్నారు. హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ... సీఎం అజ్ఞానిలా మాట్లాడుతున్నారన్నారు. దిల్‌సుఖ్ నగర్‌లో విమానాలు కొనడానికి దొరుకుతున్నాయని ఒకసారి అంటారని, హైదరాబాద్‌కు మూడు వైపులా సముద్రం ఉంటుందని మరోసారి అంటారని ఎద్దేవా చేశారు. తెలంగాణలో పాలన పిచ్చోడి చేతిలో రాయిలా ఉందన్నారు. ఆయన తెలివి ఉండి మాట్లాడుతున్నారా? తెలివి లేక మాట్లాడుతున్నారా? అని విమర్శించారు. పాలనపై పట్టులేక పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నారన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాటవేత ధోరణి అవలంభిస్తున్నారని వ్యాఖ్యానించారు.

## నల్లపాడు పోలీసుల అదుపులో బోరుగడ్డ అనిల్?

**హైదరాబాద్ పెన్ పవర్:** రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు బోరుగడ్డ అనిల్ ను నల్లపాడు పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నల్లపాడు పీఎస్ లో బోరుగడ్డ అనిల్ ను రహస్యంగా విచారిస్తున్నట్టు తెలుస్తోంది.

వైసీపి అనుకూల వ్యక్తిగా, జగన్ వీరాభిమానిగా బోరుగడ్డ అనిల్ కు గుర్తింపు ఉంది. గత ప్రభుత్వ హయాంలో విపక్ష నేతలను ఉద్దేశించి బోరుగడ్డ అనిల్ చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టించాయి. పవన్ కల్యాణ్ వంటి నేతలను కూడా ఇష్టంవచ్చినట్టు మాట్లాడిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. గుంటూరులో అతడిపై పలు కేసులు ఉన్నాయి! అయితే, కూటమి ప్రభుత్వం వచ్చాక అనిల్ అజ్ఞాతంలోకి వెళ్లినట్టు తెలుస్తోంది.

# ఐఏఎస్‌లకు చుక్కెదురు.. హైకోర్టులోనూ దక్కని ఊరట



**హైదరాబాద్ పెన్ పవర్:** క్యాట్ ఆదేశాలను సవాల్ చేస్తూ ఐఏఎస్‌లు దాఖలు చేసిన పిటిషన్లను తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. అంతేకాదు.. క్యాట్ ఆదేశాలను హైకోర్టు సమర్థించింది. 15 రోజుల పాటు ఊరట కల్పించాలన్న ఐఏఎస్ ల విజ్ఞప్తిని కూడా హైకోర్టు తోసిపుచ్చింది. తక్షణమే ఏపీలో రిపోర్ట్ చేయాలని తెలంగాణ హైకోర్టు ఆదేశించింది. క్యాట్ ఆదేశాల ప్రకారం ముందుగా ఆంధ్రప్రదేశ్‌లో రిపోర్ట్ చేయాలని, అభ్యంతరాలు, సమస్యలు ఏవైనా ఉంటే తర్వాత వింటామని ఐఏఎస్ అధికారులకు హైకోర్టు స్పష్టం చేసింది. అధికారులు ముందు వెళ్లి రిపోర్ట్ చేయాలని, కేటాయించిన రాష్ట్రాలకు వెళ్లి రిపోర్ట్ చేసిన తర్వాతే విచారణ చేస్తామని హైకోర్టు తెలిపింది. రిపోర్ట్ చేయకుండా ఏమీ చేయలేమని, ప్రజా సేవ కోసమే పనిచేయాల్సిన %×ుూ% లు ఎక్కడ అవకాశం కల్పిస్తే అక్కడికి వెళ్లాలని హైకోర్టు వ్యాఖ్యానించింది. ట్రిబ్యునల్ కొట్టేస్తే కోర్టులకు రావడం సరికాదని ధర్మాసనం అభిప్రాయపడింది. మీ వాదనలు వింటామని, కానీ ఇలాంటి విషయాల్లో ఇప్పుడు జోక్యం చేసుకోలేమని తెలంగాణ- హైకోర్టు ఐఏఎస్‌లకు స్పష్టం చేసింది. తెలంగాణలో పనిచేస్తోన్న ఏపీ కేడర్ ఐఏఎస్‌లను తిరిగి ఏపీకి వెళ్లాలని.. ఏపీలో పని చేస్తోన్న తెలంగాణ కేడర్‌కు చెందిన ఐఏఎస్ అధికారులు తెలంగాణ వెళ్లాలని డీవోపీటీ ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. దీంతో తెలంగాణలో పని చేస్తోన్న ఏపీ కేడర్ ఐఏఎస్ అధికారులు ఆమ్రపాలి, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, వాణి ప్రసాద్, ఏపీలో పని చేస్తోన్న తెలంగాణ కేడర్ అధికారిని సృజన డీవోపీటీ ఆదేశాలను క్యాట్‌లో సవాల్ చేశారు. సొంత కేడర్ స్టేట్లకు వెళ్లాలన్న డీవోపీటీ ఆదేశాలను రద్దు చేస్తూ.. తమను ప్రస్తుతం పని చేస్తోన్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా ఉత్తర్వులు ఇవ్వాలని వేర్వేరుగా క్యాట్‌కు విజ్ఞప్తి చేశారు. ఐఏఎస్‌ల పిటిషన్లపై క్యాట్ అక్టోబర్ 15న విచారణ చేపట్టింది.ఐఏఎస్ అధికారుల కేటాయింపుపై డీవోపీటీకే పూర్తి అధికారులు ఉన్నాయని ఐఏఎస్ అధికారుల తరుపు లాయర్లు వాదనలు వినిపించారు. డీవోపీటీ కూడా క్యాట్ ముందు తమ వాదనలను వినిపించింది. ఇరు వర్గాల వాదనలు విన్న న్యాయస్థానం డీవోపీటీ వాదనలతో ఏకీభవించింది. డీవోపీటీ ఆదేశాల ప్రకారం.. ఐఏఎస్ అధికారులు సొంత కేడర్ రాష్ట్రాలకు వెళ్లాలని క్యాట్ తీర్పు వెలువరించింది. అయితే క్యాట్ తీర్పును సవాల్ చేస్తూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన ఐఏఎస్‌లకు అక్కడ కూడా చుక్కెదురైంది. ఐఏఎస్‌లు ఏపీలో రిపోర్ట్ చేయడానికి (అక్టోబర్ 16, 2024) డెడ్‌లైన్ కావడంతో సదరు ఐఏఎస్ అధికారులు తీసుకునే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

# రైతులకు మంత్రి తుమ్మల గుడ్ న్యూస్: దీపావళికి డబుల్ ధమాకా



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణ రాష్ట్ర రైతులకు వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రెండు గుడ్ న్యూస్ లు చెప్పారు. నిడమానూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల రైతు భరోసా, రూ. 2లక్షల రుణమాఫీ గురించి ప్రస్తావించారు. దీపావళి పండుగ కంటే ముందే మిగిలిన 4లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని తెలిపారు. త్వరలో రైతు భరోసా కూడా అందిస్తామని అన్నారు. పంటరుణం రూ. 2 లక్షల కన్నా పైనున్న వారికి విడతల వారీగా డబ్బులు జమ చేస్తామని చెప్పారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామని.. రూ. 500 బోనస్ కూడా ఇస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనుగుణమైన పరిపాలన అందిస్తున్నామని.. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు చిన్నాభిన్నమైయ్యాని మంత్రి తుమ్మల అన్నారు. నల్గొండ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసి తీరుతామని తెలిపారు. కుందురు జానారెడ్డి1982 నుంచి రాజకీయాల్లో తన చేయి పట్టుకొని నడిపించారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. తన రాజకీయ గురువు జానారెడ్డే అని ఆయన చెప్పారు. రాష్ట్ర రాజకీయాల్లోతనను నిలబెట్టింది జానారెడ్డి అని చెప్పుకొచ్చారు. 12 శాఖల మంత్రిగా పని చేసిన జానా రెడ్డి ఆయన్ను ప్రోత్సహించారని అన్నారు. జానా రెడ్డి రాజకీయం అంటే నీతి నిజాయితీ నిబద్ధతతో ఉంటాయని మంత్రి తుమ్మల చెప్పారు.

# న్యాయదేవత కళ్లకు తొలగిన గంతలు..
# సుప్రీం కోర్టులో కొత్త విగ్రహం

ఢిల్లీ: న్యాయదేవత కళ్లకు గంతలు తొలగాయ్. అవును మీరు చదువుతుంది నిజమే. ఇన్నాళ్లూ భారతదేశంలో న్యాయ దేవత విగ్రహం కళ్లకు గంతలు ఉండేవి. ఇకపై న్యాయదేవత కళ్లకు గంతలు ఉండకూడదని దేశ అత్యున్నత ధర్మాసనమైన సుప్రీం కోర్టు నిర్ణయించింది. ఆ నిర్ణయానికి అనుగుణంగా.. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ ఆదేశాలతో సుప్రీం కోర్టులో కొత్తగా న్యాయదేవత విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.దఅత్యున్నత ధర్మాసనంలో ఏర్పాటు చేసిన న్యాయదేవత విగ్రహం కళ్లకు గంతలు లేకపోవడంతో ఈ అంశం వార్తల్లో నిలిచింది. అంతేకాదు.. ఇన్నాళ్లూ న్యాయ దేవత రెండు చేతుల్లో.. కుడి చేతిలో న్యాయానికి ప్రతిబింబంగా నిలిచే త్రాసు, ఎడమ చేతిలో ఖడ్గం ఉండేవి. సుప్రీం కోర్టులో కొత్తగా ఏర్పాటు చేసిన న్యాయ దేవత విగ్రహం ఎడమ చేతిలో ఖడ్గానికి బదులుగా రాజ్యాంగం ఉండటం గమనార్హం. సుప్రీం కోర్టులోని జడ్జీల లైబ్రరీలో ఈ విగ్రహాన్ని ఉంచారు. న్యాయం గుడ్డిది కాదని, చట్టానికి కళ్లున్నాయని బలమైన సంకేతమిచ్చే ఉద్దేశంతోనే న్యాయదేవత విగ్రహంలో సుప్రీం



కోర్టు ఈ మార్పులుచేర్పులు చేసింది. అయితే ఇన్నాళ్లూ న్యాయదేవత విగ్రహం కళ్లకు గంతలు కట్టడం, చేతిలో ఖడ్గం ఉంచడం వెనక కారణం లేకపోలేదు. "చట్టం ముందు అందరూ సమానమే.. న్యాయస్థానం డబ్బు, అధికారం.. ఇతర హోదాను చూడదు" అనే సందేశమిచ్చేందుకే న్యాయదేవత విగ్రహం కళ్లకు గంతలు కడతారు. ఇక.. చేతిలో ఉంచే ఖడ్గం విషయానికొస్తే.. అన్యాయాన్ని న్యాయదేవత చీల్చిచెండాడుతుందని సంకేతం ఇచ్చేందుకు ఇలా న్యాయదేవత విగ్రహం చేతిలో ఖడ్గాన్ని ఉంచారు. ఇంత గొప్ప అర్థం ఉన్నప్పుడు మరి న్యాయదేవత విగ్రహంలో మార్పులు ఎందుకు చేశారనే సందేహం కలగడం సహజం. బ్రిటీష్ ఛాయల నుంచి భారతదేశ న్యాయ వ్యవస్థ బయటపడాలనే ఉద్దేశంతో పాటు.. చట్టం గుడ్డిది కాదని, రెండు కళ్లు తెరిచి అందరినీ సమానంగానే చూస్తుందని చాటి చెప్పే ఉద్దేశంతో జస్టిస్ చంద్రచూడ్ ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయించినట్లు సమాచారం.

## అప్పులు, ఖర్చుల లెక్కలపై కేటీఆర్‌కు భట్టివిక్రమార్క సమాధానం ఇదీ...!

**హైదరాబాద్ పెన్ పవర్:**తమ ప్రభుత్వం వచ్చిన ఈ పది నెలల కాలంలో రూ.56 వేల కోట్లకు పైగా పాత అప్పులు, వడ్డీలను చెల్లించామని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వెల్లడించారు. ఇదే కాలంలో రూ.49 వేల కోట్ల రుణాలు తీసుకున్నామన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం అప్పులు, వ్యయంపై ఉపముఖ్యమంత్రి కార్యాలయం ఓ ప్రకటనను విడుదల చేసింది. 2023 డిసెంబర్ నుంచి 2024 అక్టోబర్ 15 వరకు అప్పులు, ఆదాయం, ఖర్చుల వివరాలను అందులో పేర్కొంది.

అక్టోబర్ 15 వరకు ప్రభుత్వం తీసుకున్న రుణాల మొత్తం రూ.49,618 కోట్లుగా ఉందని తెలిపింది. పాత అప్పులు, వడ్డీల కోసం



రూ.56,440 కోట్లు చెల్లించినట్లు తెలిపింది. వివిధ పథకాల కోసం రూ.54,346 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపింది. ప్రతి నెల 1వ తేదీనే ఉద్యోగులకు వేతనాలు చెల్లిస్తున్నట్లు పేర్కొంది.

రూ.80 వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా కట్టిందా? ఆ డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇటీవల ప్రశ్నించారు. దీనికి భట్టివిక్రమార్క తన కార్యాలయం ద్వారా పైవిధంగా సమాధానం ఇచ్చారు.

## ఆ భవనాల కూల్చివేత అధికారం హైడ్రాకు లభించింది: హైడ్రా కమిషనర్ రంగనాథ్



**హైదరాబాద్ పెన్ పవర్:**అనధికారిక భవనాల కూల్చివేత అధికారం కూడా హైడ్రాకు లభించిందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ అన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు జీహెచ్ఎంసీ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో రంగనాథ్ మాట్లాడుతూ... నగర పరిధిలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు సంబంధించి ఇకపై హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందన్నారు.

జీహెచ్ఎంసీ చట్టసవరణతో హైడ్రాకు పూర్తిస్థాయి అధికారాలు వచ్చాయన్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు ఇస్తుందని వెల్లడించారు. కూల్చివేతలు, స్వాధీనం సహా తదితర అధికారాలన్నీ హైడ్రాకు లభించాయని తెలిపారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల హైడ్రా మరింత బలపడిందన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని 27 మున్సిపాలిటీల్లో పురపాలక చట్టం ప్రకారం హైడ్రా నడుచుకుంటుందన్నారు.

## సిటీలో భారీ వర్షాలు.. అధికారులకు దాన కిశోర్ కీలక ఆదేశాలు



బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా హైదరాబాద్ లో వర్షాలు కురుస్తున్నాయి. సిటీలో మోస్తారు నుండి భారీ వర్షాలు కురుస్తోన్న నేపథ్యంలో హైడ్రా కమిషనర్, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ దాన కిశోర్ ఇవాళ (అక్టోబర్ 16) టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. రానున్న మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించడంతో అధికారులు అప్రమత్తంగా ఉండాలని దాన కిషోర్ ఆదేశించారు.

వర్ష భావ పరిస్థితుల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జోనల్ కమిషనర్లకు సూచించారు. వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద నీరు నిలువ కుండా క్షేత్రస్థాయిలో మాన్సూన్ ఎమర్జెన్సీ బృందాలను అప్రమత్తం చేయాలని క్షేత్ర స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ట్రాఫిక్ పోలీస్, వాటర్ వర్క్స్ విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని నగర వాసులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

## హైడ్రాపై పురపాలక శాఖ కీలక ఉత్తర్వులు

- జీహెచ్ఎంసీ చట్టంలోని విశేషాధికారాలను కల్పిస్తూ ఉత్తర్వులు
- ఈటీవలే హైడ్రాపై ఆర్డినెన్స్ తెచ్చిన తెలంగాణ ప్రభుత్వం
- అంతకుముందు, హైడ్రా ఏర్పాటుకు హైకోర్టు క్లీన్ చిట్

**హైదరాబాద్ పెన్ పవర్:** హైడ్రాపై పురపాలక శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. జీహెచ్ఎంసీ చట్టంలోని విశేషాధికా రాలను హైడ్రాకు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలే హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఆర్డినెన్స్ తీసుకువచ్చింది. ఇప్పుడు పురపాలక శాఖ విశేషాధికారాలు కల్పిస్తూ ఉత్తర్వులు ఇచ్చింది.

**హైడ్రా ఏర్పాటుకు హైకోర్టు క్లీన్ చిట్**

హైడ్రాకు హైకోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. హైడ్రా పేరుతో జరుగుతున్న కూల్చివేతలపై విపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. హైడ్రా పేరుతో జరుగుతున్న కూల్చివేతలను ఆపివేయాలని హైకోర్టుకు వెళ్లగా... న్యాయస్థానం క్లీన్ చిట్ ఇచ్చింది. హైడ్రా ఏర్పాటును తప్పుపట్టలేమని హైకోర్టు వెల్లడించింది. దీనిని ఏర్పాటు చేసే అధికారం ప్రభుత్వానికి ఉందని స్పష్టం చేసింది. ఈ సందర్భంగా నిజాం కాలంనాటి రెవెన్యూ చట్టాన్ని ప్రస్తావించింది.

## అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం.. ఏపీకి చెందిన ముగ్గురి మృతి!

**హైదరాబాద్ పెన్ పవర్:**అగ్రరాజ్యం అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. రాండాల్ఫ్ సమీపంలో సోమవారం సాయంత్రం ఈ దారుణ ఘటన జరగ్గా ఈ ప్రమాదంలో ఐదుగురు ఎన్ఆర్ఐలు ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ఓ మహిళ సహా ముగ్గురుఏపీలోని ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన వారు ఉన్నారు.దక్షిణ బాన్‌హామ్ కు ఆరు మైళ్ల దూరంలో స్టేట్ హైవే పై సాయంత్రం 6.45 గంటలకు రెండు వాహనాలు ఢీకొనడంతో ఈ ఘోర ప్రమాదం జరిగింది.ఈ ఘోర ప్రమాదానికి సంబంధించి పూర్తి వివరాలు , మృతుల పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.ఈ ఘటనను మంత్రి కొండపల్లి శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్లామని ప్రవాస భారతీయ ప్రతినిధులు తెలిపారు. ఈ ప్రమాదం గురించి టెక్సాస్ పబ్లిక్ సేఫ్టీ వర్గాలు ప్రకటించాయి.ప్రాథమికంగా అందిన సమాచారం ప్రకారం.. ఈ ప్రమాదంలో చనిపోయినవారిని తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన వారిగా అధికారులు గుర్తించారు

## మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాలి



**హైదరాబాద్ పెన్ పవర్:** సమ్మక్క సారలమ్మ అమ్మవార్ల దర్శనానికి రావడం చాలా సంతోషమని మంత్రి కొండా సురేఖ అన్నారు. మేడారం జాతర సమయంలో కోట్లాది భక్తులు అమ్మవార్లను దర్శించుకుంటారు, భక్తులకు చీమ కూడా కుట్టకుండా తల్లులు కాపాడుతారు. మన ప్రభుత్వం గత పదేళ్ల పాలన లో లేకపోవడం వలన జాతీయ పండుగ గా జరుపుకోలేక పోతున్నాం భాధాకరమని అన్నారు. మేడారం జాతరకు జాతీయ హోదా కల్పించాల్సిన అవసరం ఉంది. సీతక్క గిరిజన బిడ్డగా సమ్మక్క సారలమ్మ జాతర మేడారం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేసింది. సమ్మక్క సారలమ్మ అమ్మవార్లు మా ఇంటి ఇలవేల్పు మా కుటుంబంలో ఈ రోజు మా మనువడు మొక్కు చెల్లించడానికి కుటుంబ సమేతంగా రావడం జరిగింది.
రానున్న రోజుల్లో మేడారం లో మరింత అభివృద్ధి జరిగే విధంగా ప్రణాళిక రూపొందిస్తామని అన్నారు.

## కాంగ్రెస్ నేతల నిరసన

**హైదరాబాద్ పెన్ పవర్:** హనుమకొండ జిల్లా ధర్మ సాగర్ మండలంలో కాంగ్రెస్ నాయకులు నిరసనకు దిగారు. జెండా మోసిన కార్యకర్తలను కాదని.. కడియం వర్గీయులకు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆరోపించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ, కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలకు సమాచారం లేదు. కార్యక్రమం ఏదైనా కడియం వర్గీయులదే పై చేయి. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు కూడా మా మాట వినడం లేదు. స్టేషన్ ఘనపూర్ లో సింగపురం ఇందిరా కాంగ్రెస్ పార్టీనీ లో బ్రతికించింది. ఇందిరమ్మ ఇళ్ల కమిటీలను రద్దు చేయాలి. రద్దు చేసి పాత కాంగ్రెస్ వారికి ప్రాధాన్యత ఇవ్వాలి. కడియం శ్రీహరి టిడిపి, టిఆర్ఎస్ లో ఉన్నప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం. కాంగ్రెస్ పార్టీలో ఉండి కూడా ప్రతిపక్షంలో ఉన్నట్టే ఉందని అన్నారు.

# మా ఇళ్ల మధ్య బ్రాందీ షాపు వద్దు

**హైదరాబాద్ పెన్ పవర్:**బుచ్చిరెడ్డిపాలెం పట్టణంలోని ముంబై జాతీయరహదారికి ఆనుకొని వున్న శాంతినగర్ సమీపంలో బ్రాందీ షాపు వద్దని మహిళలు నిరసన చేపట్టారు. తమ నివాసాల వద్ద బ్రాందీ షాపు తో అనేక సమస్యలు,గొడవలు వస్తున్నాయని ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడే చేరుకొని స్థానికులతో, షాపు యజమానులతో మాట్లాడి షాపును మూయించి వేశారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా తాగుబోతుల ద్వారా నరకాన్ని అనుభవించామని వాపోయారు. తమ ఇళ్ల పక్కనే మద్యం సేవిస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తమ ఇళ్లలో దొంగతనాలు జరిగిన సందర్భాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడు మళ్లీ 5 సంవత్సరాలు ఇక్కడే బ్రాందీ షాపు ఏర్పాటు చేసి తమను మరింత ఇబ్బందులకు గురి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. తాగుబోతులు అటుగా వెళ్లే మహిళలపై అసభ్యకరంగా




ప్రవర్తిస్తున్నారని వాపోయారు.ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి దృష్టికి తమ సమస్య ను తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే స్పందించి అక్కడ షాపు పెట్టవద్దు అని చెప్పినా ఎమ్మెల్యే ఆదేశాలను బేఖాతరు చేస్తూ మద్యం షాప్ ఓపెన్ చేశారని ఇకనైనా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి స్పందించి తమ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరారు.

## అంతర్రాష్ట్ర చైన్ స్నాచింగ్ గ్యాంగ్ సభ్యుడు అరెస్టు

**హైదరాబాద్ పెన్ పవర్:**శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గ సబ్ డివిజన్ పరిధిలోని అక్టోబర్ ఒకటో తేదీన ఒకే రోజున వజ్రపు కొత్తూరు కాశిబుగ్గ బారువ కంచిలి పోలీస్ స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ నేరాలకు పాల్పడిన ప్రధాన ముద్దాయిని పట్టుకోవడం జరిగిందని ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి వెల్లడించారు. బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో కేసులు యొక్క పూర్వపరాలను వెల్లడించారు. ఈ నెల ఒకటవ తేదీన కంచిలి మండలం మఖరాంపురం జంక్షన్ దగ్గర, బారువ మండలం కోర్లాం గ్రామం దగ్గరలో, అయ్యప్ప ధాబా దగ్గర, వజ్రపుకొత్తూరు మండలం బెండి గేటు జంక్షన్,3 రోడ్లు దగ్గర మూడు చైన్ స్నాచింగ్ లో చేసారు. ప్రధాన నిందితుడు చిన్మయ ప్రధాన్ దొంగలించిన బంగారు వస్తువులు జాడుపూడి కాలనీ జంక్షన్ దగ్గరలో గల బోలా శంకర్ ధాబా వెనుకకు వెళ్లి మట్టిలో గొయ్యి తీసి దాచి పెట్టారు. తాజాగా మంగళవారం దాచిపెట్టిన బంగారు వస్తువులను తీసుకొని వెళ్లడానికి వచ్చి తీసుకొని వెళ్తుండగా కంచిలి పోలీస్ లకు దొరికిపోయాడు. నిందితుడినుంచి ఆరున్నర తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నామని అయన తెలిపారు.

## పోలీసులకు ఆరోగ్య పరీక్షలు



**హైదరాబాద్ పెన్ పవర్:**సిద్దిపేట జిల్లా పోలీస్ సిబ్బందికి పరీక్షల కార్యక్రమాన్ని రాజగోపాలపేట పిహెచ్సి ప్రైమరీ హెల్త్ సెంటర్లో పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ పోలీస్ అధికారులు సిబ్బంది ప్రైమర్ హెల్త్ సెంటర్లో బ్లడ్ శాంపిల్స్ ఇవ్వడం జరిగింది. ఆరోగ్యమే మహాభాగ్యం. ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చు. పోలీసులకు విధినిర్వహణ ఎంత ముఖ్యమో ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యం. మన ఆరోగ్యం మన చేతుల్లో ఉంటుంది. ఆహారపు అలవాట్లలో మార్పు రావాలి. సాత్విక ఆహారం భుజించడం ఉత్తమం. మనం తీసుకునే ఆహారంలో పాలు పండ్లు తప్పకుండా ఉండాలని అన్నారు.

## గాంధీ భవన్ లో హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం



**హైదరాబాద్ పెన్ పవర్:**
గాంధీభవన్ లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి కార్యదర్శులు విష్ణునాథ్ విశ్వనాథం, హైదరాబాద్ జిల్లా మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్, ఎమ్మెల్సీ టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అజారుద్దీన్, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, సమీరుల్లా, పోటీ చేసిన అభ్యర్థులు, కార్పొరేషన్ చైర్మన్ లు, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు. రాబోయే గ్రేటర్ హైదరాబాద్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల పై ప్రచారం, పార్టీ పటిష్టత తదితర అంశాలు పై చర్చించారు.

## గురుకులాల విషయంలో డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు

**హైదరాబాద్ పెన్ పవర్:** గురుకుల పాఠశాలల విషయంలో డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇకపై గురుకుల కార్యదర్శి రోజూ ఒక పాఠశాలను పరిశీలించాలని ఆదేశించారు.గురుకుల పాఠశాలలో నాణ్యతతో కూడిన విద్యాబోధన, సౌకర్యాల కల్పన వంటి అంశాలపై ఆ శాఖ కార్యదర్శులతో భట్టి విక్రమార్క సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. గురుకుల పాఠశాలల భవనాల అద్దె చెల్లింపునకు నిధులు వెంటనే విడుదల చేయాలన్నారు. అద్దె భవనాల యజమానులతో మాట్లాడి అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గురుకుల కార్యదర్శి క్షేత్ర స్థాయి పరిశీలన వివరాలతో నివేదిక ఇవ్వాలని ఆదేశించారు.

# సమగ్ర కులగణనకు కసరత్తు..!

## ఒకట్రెండు రోజుల్లో మార్గదర్శకాలు..



**హైదరాబాద్ పెన్ పవర్:**సమగ్ర కులగణన చేపట్టేందుకు జిల్లాల అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది. ఇప్పటికే దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఒకట్రెండు రోజుల్లో మార్గదర్శకాలు వెలువడనున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ప్రణాళిక శాఖ ఆధ్వర్యంలో జరిగే ఈ భారీ క్రతువును రెండు నెలల్లో పూర్తి చేయాలని సర్కారు భావిస్తోంది. ఈ దిశగా మూడు జిల్లాల ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి సిబ్బందిని కార్యోన్ముఖులను చేస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ సమయంలో గత భారాస ప్రభుత్వం 2014లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించింది. జనాభా దామాషా ప్రకారం ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉండాలని గత కొన్నాళ్ల నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో పదేళ్ల అనంతరం మరోసారి సమగ్ర కులగణన చేపట్టనుండటం విశేషం.

సమగ్ర వివరాల సేకరణ

కులగణనలో క్షేత్రస్థాయి సిబ్బంది ప్రతి కుటుంబం కులంతో పాటు వారి ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులు, విద్యా, ఉద్యోగం తదితర పరిస్థితులను సేకరించనున్నారు. వీటన్నింటినీ క్రోడీకరించి సమగ్ర నివేదికను జిల్లాల వారీగా ప్రభుత్వానికి నివేదించనున్నారు. బీసీల్లోని ఉపకులాలను సైతం ఈ సర్వేలో పొందుపరచనున్నారు. దీని ద్వారానే రానున్న పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో బీసీల కోటాను నిర్ధారించనున్నారు.

రాజకీయ అవకాశాలు లభిస్తాయని

ప్రస్తుతం మూడు జిల్లాల్లోనూ మొత్తం జనాభాలో సుమారు 52 శాతం బీసీ జనాభా ఉంది. ఉమ్మడి జిల్లాలో అనాదిగా ఆధిపత్య వర్గాల అండ లేకపోవడంతో బీసీలకు రాజకీయంగా సరైన ప్రాధాన్యం దక్కడం లేదని ఏళ్ల నుంచి ఆయా సంఘాలు విమర్శిస్తున్నాయి. ఈ సర్వే ద్వారా బీసీ లెక్క తేలితే దాని ఆధారంగా రాజకీయ అవకాశాలు లభిస్తాయని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నోడల్ ఏజెన్సీగా ఉన్న ప్రణాళిక శాఖలో తగినంత సిబ్బంది లేకపోవడంతో ఈ సర్వే జరిగే రెండు నెలల పాటు ఇతర శాఖల నుంచి పలువురిని డిప్యుటేషన్ మీద తీసుకోనున్నట్లు తెలిసింది. సర్కారు నుంచి మార్గదర్శకాలు విడుదలైన వెంటనే క్షేత్రస్థాయిలో పని మొదలుపెట్టాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలో ఒకట్రెండు రోజుల్లో దీనిపై ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఉన్నతాధికారులు దిశానిర్దేశం చేయనున్నట్లు సమాచారం.

# పల్నాడుకు మరో రోడ్డు మంజూరు

- కొండమోడు - పేరేచర్ల జాతీయ రహదారికి రూ.881.61 కోట్లు
- వివరాలు వెల్లడించిన ఎంపీ లావు కృష్ణ దేవరాయలు
- కేంద్రానికి పల్నాడు ప్రజానీకం తరుపున ధన్యవాదాలు తెలిపిన ఎంపీ లావు



**హైదరాబాద్ పెన్ పవర్:** జిల్లాలో కేంద్ర ప్రభుత్వం మరో మహా రోడ్డు నిర్మాణానికి రూ. 881.61 కోట్లు మంజూరు చేసిందని నరసరావుపేట ఎంపీ, పార్లమెంట్ టిడిపి పక్ష నాయకుడు లావు శ్రీ కృష్ణ దేవరాయలు వెల్లడించారు. బుధవారం ఉదయం ఢిల్లీలో అయన మాటాడారు. పల్నాడు జిల్లాలోని కొండమోడు – పేరేచర్ల జాతీయ రహదారి నిర్మాణానికి కేంద్ర రవాణా మరియు రహదారుల శాఖా మంత్రి నితిన్ గడ్కరీ రూ. 881 కోట్లు మంజూరు చేశారని ఎంపీ పేర్కొన్నారు. ఈ రహదారిని కేంద్రం ప్రభుత్వంలోని భరత్ మాలా ప్రాజెక్టు నుండి ఎన్ హెచ్ (ఓ ) కిందకు మార్చి నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. ఈ రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఎన్నో ఏళ్ళుగా ఈ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు. ముఖ్య మంత్రిగా కొణిజేటి రోశయ్య హయం నుంచి రోడ్డు నిర్మాణం త్వరలోనే అనే ప్రచారం సాగింది, కానీ కార్య రూపం దాల్చలేదు, ఎంపీ శ్రీ కృష్ణ దేవరాయలు ఈ రోడ్డు నిర్మాణం విషయంలో కేంద్ర ప్రభుత్వం తో పలుమార్లు చర్చించి పట్టు పట్టారు. శ్రీకృష్ణ దేవరాయలు కృషితోనే జాతీయ రహదారిగా గుర్తింపు పొందిన ఈ రహదారికి ఇప్పుడు మంత్రి నితిన్ గడ్కరీ నిధులు మంజూరు చేశారు. మొత్తం 49.917.కి మీ.దూరం ఉన్న ఈ 4 లైన్ల జాతీయ రహదారి రూ. 881.61కోట్లతో పనులు త్వరలో ప్రారంభం కానున్నాయని శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు. దీనిలో భాగంగా ఈ జాతీయ రహదారికి అనుబంధంగా సత్తెనపల్లి, మేడికొండురుల వద్ద 2 బైపాస్ రోడ్లు నిర్మించనున్నారు అని ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయలు తెలిపారు .

## మూసీ పరివాహక ప్రజలకు అండగా బీఆర్ఎస్



**హైదరాబాద్ పెన్ పవర్:** మూసి ప్రక్షాళన పేరుతో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు ప్రభుత్వం గురి చేస్తుందని బీఆర్ ఎస్ నేతలు అంటున్నారు. గతంలో తెలంగాణ భవన్ కి మూసి పరివాహక ప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున వచ్చి బాధలు చెప్పుకున్న విషయం తెలిసిందే. బి ఆర్ ఎస్ ఎంఎల్ఏ లు కేటీఆర్, హరీష్ రావు మూసి పరివాహక ప్రాంతలు ఇప్పటికే పర్యటన చేసారు. పేదల ఇళ్ల జోలికి వస్తే సహించేది లేదు అని తెలిపారు. గతంలో 16వేల కోట్ల మూసి సుందరికరణకు గత ప్రభుత్వం సిద్దమయింది.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష 50 వేల కోట్లకు ఎప్పటికి వెళుతుంది అని నిలదీస్తున్నారు. ఎస్ టి పి ల ను గత ప్రభుత్వం హయంలోనే పూర్తి చేసిందని అంటున్నారు.

## భారీ వర్షాలు..చెన్నైలో నీటమునిగిన ఇంజినీరింగ్ కాలేజీ

**హైదరాబాద్ పెన్ పవర్:** బంగాళాఖాతంలో వాయుగుండం ప్రభావంతో తమిళనాడును వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. చెన్నైలోని అనేక ప్రాంతాలు ఇప్పటికే నీట మునిగాయి. స్థానిక సత్య భామ ఇంజినీరింగ్ కాలేజీ ఆవరణలో మూడు అడుగుల మేర నీరు చేరింది. ఈ క్రమంలో నడుము లోతు నీటిలో విద్యార్థులు తమ బ్యాగులను పట్టుకుని బయటకు వెళ్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరలవుతోంది.

## సీఎం రేవంత్ ను కలిసిన డీఎస్పీ

**హైదరాబాద్ పెన్ పవర్:**

జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టివిక్రమార్క ని సినీ సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ నెల 19న జరిగే మ్యూజికల్ కార్యక్రమానికి సీఎం, డిప్యూటీ సీఎం లను ఆహ్వానించారు.

## వరంగల్ నేతలపై కాంగ్రెస్ అధిష్టానం సీరియస్..?



**హైదరాబాద్ పెన్ పవర్:**జిల్లాలో కొండా వర్గీయులు రెచ్చిపోతున్నారని మంత్రి కొండా సురేఖపై వరంగల్ ఎమ్మెల్యేలు అధిష్టానానికి ఫిర్యాదు చేశారు. దీంతో ఈ గొడవలకు ముగింపు పలికేందుకు అధిష్టానం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి బాధ్యతలు అప్పగించింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు చిన్న చిన్న విషయాలకు ఇలా గొడవలు పడితే పార్టీకి నష్టం జరుగుతుందని ఎమ్మెల్యేల మధ్య సమన్వయం కుదుర్చాలని మంత్రి పొంగులేటికి అధిష్టానం బాధ్యతలు అప్పగించింది.

## సీఎం రేవంత్ కు కృతజ్ఞతలు

**పటాన్ చెరు పెన్ పవర్:** గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రజాపాలన అందిస్తున్నారని, పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని రహదారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇటీవల 20 కోట్ల 80 లక్షల రూపాయల నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీ చేసిందని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్చెరు అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రి కొండా సురేఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, మంత్రి దామోదర రాజ నరసింహాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంగారెడ్డి జిల్లా పటాన్చెరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో.. నిధులకు సంబంధించిన వివరాలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వెల్లడించారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్చెరు నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి కోసం ఇటీవల ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా నూతన రహదారుల నిర్మాణం, బ్రిడ్జిల నిర్మాణానికి 20 కోట్ల 80 లక్షల రూపాయలు ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు. అతి త్వరలో టెండర్లు పూర్తిచేసి పనులు ప్రారంభిస్తామని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. నూతన రహదారుల నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

## మిస్డ్ కాల్ చేయండి - ఓటు నమోదు పొందండి

**పట్టభద్రుల సౌకర్యార్థం మొబైల్ నంబర్ 9240021444**

**మిస్డ్ కాల్ క్యాంపియన్ పోస్టర్ ను ఆవిష్కరించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి**

**హైదరాబాద్ పెన్ పవర్:**పట్టభద్రుల ఓటరు నమోదు సులభతరం చేసేందుకు మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఒక మొబైల్ నెంబర్ ను ఏర్పాటు చేశామని ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు... బుధవారం కరీంనగర్ అల్ఫోర్స్ మెయిన్ క్యాంపస్ లో పట్టబద్రుల ఓటు నమోదు కోసం మిస్డ్ కాల్ క్యాంపియన్ పోస్టర్ ను ఆవిష్కరించారు... అనంతరం మీడియాతో మాట్లాడుతూ పట్టభద్రుల ఓటు వ్ నమోదు కోసం మిస్డ్ కాల్ క్యాంపెయిన్ ద్వారా ఓటు నమోదు చేసుకునేందుకు 50 మంది సిబ్బందిని ఏర్పాటు చేశామని వెల్లడించారు... తాము కేటాయించిన నంబర్ 9240021444 కు మిస్డ్ కాల్ చేసినట్లయితే తమ సిబ్బంది అందుబాటులోకి వచ్చి ఓటు నమోదుకు సహకరిస్తారని వెల్లడించారు.. ఓటరు నమోదుకుఒక కలర్ ఫోటో తో పాటు , ఆన్ లైన్ ఒరిజినల్ డిగ్రీ మెమోను అప్ లోడ్ చెయ్యాలని పేర్కొన్నారు.. గతంలో 1,లక్ష 97 వేల పట్టబద్రులు మాత్రమే ఓటర్లుగా నమోదు కాబడ్డారని ..ఇప్పుడు 4లక్షల సభ్యత్వ నమోదు టార్గెట్ గా పనిచేస్తున్నామని వెల్లడించారు

**ప్రైవేటు డిగ్రీ, పీజీ కళాశాలల ఫీజు రీయింబర్స్ మెంటు నిధుల విడుదలకు సహకరిస్తా..**

రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు డిగ్రీ ,పీజీ కళాశాలల యాజమాన్యాల ఫీజు రియంబర్స్ మెంటు నిధులు విడుదల గాక ఇబ్బందులు పడుతున్నారని వారి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని .. ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.. కళాశాల యాజమాన్యం సమన్వయం పాటించాలని కోరారు...గత నెల రోజులుగా ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ ,నిజామాబాద్ మెదక్ జిల్లాల వ్యాప్తంగా ఓటర్ నమోదు అవగాహన కోసం పర్యటించానని చాలామంది ఉద్యోగులు ,నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని వారి సమస్యలను పరిష్కరించేందుకు శాసనమండలిలో పట్టభద్రుల గొంతుకనవుతానని అన్నారు.. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న డిఏ ల మంజూరు కి కృషి చేస్తానని అన్నారు... పోటీ పరీక్షలకు సిద్ధపడే యువత కోసం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రత్యేక యాప్ ను రూపొందిస్తున్నట్టు వెల్లడించారు.. ఈ యాప్ ద్వారా నిరుద్యోగులకు 6 నెలలు ఉచిత శిక్షణ ఇస్తామని వెల్లడించారు.. తనను పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపిస్తే ఉమ్మడి నాలుగు జిల్లాలలో యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ఏర్పాటు చేస్తామని వెల్లడించారు..

# కిడ్నీ వ్యాధి గ్రస్థులకి శుభవార్త..!

**హైదరాబాద్ పెన్ పవర్:** సిద్దిపేట డయాలసిస్ సెంటర్ కు మరో 5 పడకలు మంజూరుఇప్పటికే 10 పడకలతో సిద్దిపేట లో డయాలసిస్ సేవలు కొత్త 5 పడకలతో మొత్తంగా 15 పడకలతో అందుబాటులో కి రానున్న డయాలసిస్ సేవలు వ్యయ ప్రయాసల నుండి ఉపశమనం. కిడ్నీ వ్యాధి గ్రస్థులు సద్వినియోగం చేసుకోవాలి...మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు.సిద్దిపేట లోని కిడ్నీ వ్యాధి గ్రస్థులకు మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు శుభవార్త చెప్పారు. మరో 5 పడకలు సిద్దిపేట డయాలసిస్ సెంటర్ లో అందుబాటులో కి రానున్నట్లు హరీష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట ప్రాంతం లోని కిడ్నీ వ్యాధి గ్రస్తుల వ్యయప్రయాసలు దృష్టిలో పెట్టుకొని హైదరాబాద్ తరవాత సిద్దిపేట లోనే తొలి డయాలసిస్ సెంటర్ ను మంజూరు చేసుకున్నామని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రం లో నగరాలకు పరిమితం అయిన ఈ డయాలసిస్ సెంటర్ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినక తొలి డయాలసిస్ సెంటర్ 5 పడకలతో సిద్దిపేట లో ఏర్పాటు చేసుకున్నాం తరవాత రాష్ట్రం లోని అన్ని నియోజకవర్గాల్లో డయాలసిస్ సేవలు అందుబాటులో కి తెచ్చామన్నారు. కిడ్నీ వ్యాధి తో బాధపడుతున్న రోగులు హైద్రబాద్ వెళ్లే పరిస్థితి. కానీ ఆ బాధను గుర్తించి సిద్దిపేట లోనే సెంటర్ ని ఏర్పాటు చేశామని, ఇలాంటి వ్యాధి తో బాధపడుతున్న వారు ఎంతో మంది, లక్షలు ఖర్చు పెట్టిన నయం కానీ వ్యాధి కానీ ఉచితంగా నయం అయ్యే విధంగా ఇది సిద్దిపేట ప్రజలకు ఒక వరమని చెప్పారు. మొదట 5 పడకలతో



మొదలైన డయాలసిస్ సెంటర్ ప్రజల అవసరల దృష్ట్యా మరో 5 పడకలు మంజురు కాగా కొత్తగా హరీష్ రావు మరిన్ని విజ్ఞప్తుల మేరకు మరో కొత్తగా 5 పడకలు మంజురు అయ్యాయి. త్వరలోనే సిద్దిపేట డయాలసిస్ సెంటర్ లో అందుబాటులోకి రానున్నాయ్. కిడ్నీ వ్యాధి గ్రస్తులకు వరం గా మారనుంది.

78వేల 800 కేసులు, తగ్గిన లక్షల ఖర్చు లు, వ్యయప్రయసలు

సిద్దిపేట నియోజకవర్గం లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ప్రత్యేక చొరవ తో రాష్ట్రం లోనే తొలి డయాలసిస్ సెంటర్ 2017 లో మొదట 5 పడకలతో ప్రారంభం అయింది. హరీష్ రావు వచ్చిన అనేక విజ్ఞప్తుల దృష్ట్యా 2019 లో మరో 5 పడకలు మంజూరు చేశారు. ప్రస్తుతం వందల మంది డయాలసిస్ సేవలు అందుబాటులో వస్తున్న తరుణం లో గడిచిన ఈ ఏడు సంవత్సరాలలో 78 వేల కేసులు అంటే వ్యాధి గ్రస్థులు రెండు మార్లు మూడు మార్లు చేసుకుకొనే అవకాశం ఈ డయాలసిస్ సెంటర్ లో బాధితులకు చికిత్స అందింది.. ప్రస్తుత తరుణం లో కిడ్నీ వ్యాధి గ్రస్థులు పెరిగారు, మరో వైపు హైదరాబాద్ లాంటి నగరాలకు వెళ్లి చేపించుకొనే ఆర్థిక పరిస్థితి లేకేపోవడం ఎన్నో వ్యయ ప్రయాసలు లోను కావడం తో ప్రజల నుండి అనేక విజ్ఞప్తులు హరీష్ రావు గారి ద్రుష్టి కి రాగ మరో 5 పడకలు కొత్తగా మంజూరు అయ్యాయి. దీనితో సిద్దిపేట డయాలసిస్ సెంటర్ లో మొత్తం 15పడకల తో డయాలసిస్ సెంటర్ అందుబాటులో కి రానుంది ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలి

**హైదరాబాద్ పెన్ పవర్:**
గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ పై,నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలిఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ అధికారుల,సిబ్బంది పని తీరు భేష్..ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, గ్రామాల్లో విజబుల్ పోలీసింగ్, నేరాల నియంత్రణ పై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వార్షిక తనిఖీల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట్ సర్కిల్ కార్యాలయం, ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ

ఈరోజు వార్షిక తనిఖీలో భాగంగా ఎల్లారెడ్డిపేట్ సర్కిల్ కార్యాలయం తనిఖీ చేసి సర్కిల్ పరిదిలో నమోదు అవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో సిడి ఫైల్స్, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించి, కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా క్వాలిటీ ఇన్వెస్టిగేషన్ ఉండాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ శాంతి భద్రతల పరిరక్షణకు ఆయాఎస్సై ల ద్వారా చర్యలు చేపట్టాలని, సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని సూచించారు.

అనంతరం ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలు, స్టేషన్ రికార్డ్స్ , వర్టికల్స్ అమలు తీరు,స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్, పెండింగ్లో



ఉన్న గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల సి.డి ఫైల్స్ లను తనిఖీ చేసి స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ.

ప్రజలకు మరింత చేరువ అయ్యేలా పోలీస్ విధులు ఉండాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలన్నారు.

నేరాల నియంత్రణకై పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో విజిబుల్ పోలీసింగ్ అమలు చేయాలని,విలేజ్ పోలీస్ అధికారులు తమకు కేటాయించిన

గ్రామాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో సస్పబంధాలు కలిగి ఉండాలని, గ్రామాలకు సంబంధించిన పూర్తి సమాచారం విపివో ల దగ్గర ఉండాలని ఏదైనా సంఘటనలు జరిగితే వెంటనే ఉన్నత అధికారులకు తెలియజేయాలన్నారు.

ఎస్పీ వెంట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్, ట్రైని ఎస్ఐ రాహుల్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు